జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబాబాద్
ఆదివారం 19 -10-2025 | పేజీలు:6

# ముగిసిన మద్యం టెండర్లు

సుబేదారి, అక్టోబర్ 18 : కొత్త మద్యం షాపుల టెండర్లకు దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. రెండేళ్ల కాల వ్యవధి కోసం రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. శనివారం చివరి రోజు కావడంతో ఉమ్మడి జిల్లాలోని వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములు గు, జయశంకర్ భూపాలపల్లిలో ఎక్సైజ్ శాఖ అధికారులు అర్ధరాత్రి వరకు దరఖాస్తు లు స్వీకరించారు. ఉమ్మడి జిల్లాలో 294 షాపులకు శుక్రవారం వరకు 4,544 దరఖాస్తులు రాగా, శనివారం ఒక్కరోజే 6,245 దరఖాస్తులు రావడం తో మొత్తంగా 10,789కి చే రింది. ప్రభుత్వ ఖ జానాకు టెండర్ల రూపంలో రూ. 323.67 కోట్ల ఆ దాయం చేరింది. చివరి రోజున మద్యం టెండర్లకు పాత, ప్రస్తుతం షాపులు నిర్వహిస్తున్నవారు, కొత్తవారు సిండికేట్‌గా మారి ఎక్కువ సంఖ్యలో టెండర్లు దాఖలు చేశారు. పోటీ తక్కువ ఉన్న షాపుల వివరాలు తెలుసుకొని చివరి సమయంలో దరఖాస్తులు అందజేశారు.




# బంద్ సక్సెస్






## బీసీ బిల్లు పై కపట నాటకం ఆడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నిరసన ర్యాలీ.

బీసీ లను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు.

ఉద్యమాలతోనే బీసీల 42% బిల్లు సాధ్యం కేజీ కేస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ.

బీసీ బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి - సమ్మిగౌడ్ చిలువేరు.

6 లో

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ జేఏసీ బంద్ కు అన్ని పార్టీల మద్దతు
- మరిపెడలో వేర్వేరుగా నిరసన తెలిపిన ప్రధాన పార్టీలు
- బీజేపీ నాయకులు సైతం బీసీ రిజర్వేషన్ కు మద్దతు
- ఏకతాటిపైకి రాని ప్రధాన పార్టీ బీసీ నేతలు



2 లో

# బీసీ బందుకు మద్దతుగా వామపక్షాల నిరసన ప్రదర్శన

## తొర్రూరు డివిజన్ కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం

తొర్రూరు , అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ) : రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్ తో శనివారం నిర్వహించిన బీసీ బందును పురస్కరించుకుని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీలనాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. బీసీ పోరాట సంఘాల రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా తొర్రూర్ లో శనివారం భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మంజంపల్లి వీరన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట సాయిలు ఊడుగుల చిన్న లింగయ్య, హెచ్ యాకయ్య, సిపిఎం నాయకులు సోమిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటు ఆమోదాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంటే ఒక రాష్ట్రంలో బిజెపి పార్టీ బందుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. రాజకీయ ద్వంద వైఖరి కాకుండా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వారన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి చేతులు దులుపుకోవడం కాదని రాష్ట్రంలోని అన్ని పార్టీలు కుల సంఘాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద వైఖరితో ప్రజలను మోసం చేసే మరోసారి ఓట్ల ద్వారా అధికారం సంపాదించాలని చేస్తున్న కుట్రలను అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు చట్టబద్ధత యుద్ధ ప్రాతిపదికన కల్పించకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఓమ బిక్షపతి , సిపిఎం మండల నాయకులు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, మాస్ లైన్ డివిజన్ నాయకులు చింతా నవీన్ , న్యూ డెమోక్రసీ నాయకులు తండా సురేష్ , సాయిమల్లు, కిరణ్ ,ఏకాంతం ,వెంకన్న పుల్లయ్య, సంతోష్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు.




# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

తొర్రూరు, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ అడ్డుకుంటుందని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని దుకాణ సముదాయాలు బంద్ చేయించి డిపో ఎదుట నిరసన తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో బైక్ ర్యాలీ చేపట్టి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి సోమేశ్వరరావు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన వచ్చినా పార్లమెంట్లో చట్టం చేయకుండా మోదీ ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు.బీజేపీ నిజంగా బీసీల పక్షాన ఉంటే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీ బిల్లు పై బిజెపి నాయకులు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నారని, బీసీ బిల్లుకు మద్దతు ఇస్తూనే ప్రధాని మోడీని కలిసి పార్లమెంటులో చట్టం చేసేలా ఒత్తిడి తేవడానికి నిరాకరిస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. బీసీలను మోసగించే కుట్రలను ఆ సమాజం గమనిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,గుండాల నరసయ్య,చెవిటి సధాకర్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, నల్లమాస సమ్మయ్య, సురేందర్ రాజు,బచ్చలి లక్ష్మణ్,మోకాటి వెంకన్న,దీకొండ మధు, మొగుళ్ల లింగన్న గౌడ్, నల్లపు రాజు, కక్కెర్ల సహదేవ్, వెన్నం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి, కాసర్ల రంగయ్య, అలువాల సోమయ్య,వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, జలీల్, లాక్య నాయక్, మహేష్ యాదవ్, దేవేందర్ రాజు, జలీల్,వెలుగు మహేశ్వరి, అనిత, రాణి,మేఘ్య నాయక్, రంగయ్య, మహేష్, బుచ్చి రాములు, మహబూబ్ పాషా,అజ్మీరా రమేష్,జాటోత్ సంతోష్, బానోత్ సాగర్ పాల్గొన్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మరిపెడ,అక్టోబర్18 (ప్రజాజ్యోతి): జనాభా ప్రాతిపదికన అత్యధిక శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శనివారం రాష్ట్ర బీసీ జేఏసీ చేపట్టిన బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. బంద్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వ్యాప్తంగా వర్తక వ్యాపారులు స్వచ్ఛందగా బంద్ పాటించగా, మూడు ప్రధాన పార్టీల్లోని బీసీ నాయకులు వేర్వేరుగా జాతీయ రహదారిపై నిరసన తెలియజేశారు. తొలుత కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పాఠశాలలు, బ్యాంకులు, వ్యాపార సముదాయాలు మూయించారు. టీడీపీ, సీపీఎం, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు ఉదయం కాంగ్రెస్ తో పాటుగా నిరసన తెలిపాయి. అనంతరం మునిసిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఎదుట రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ నాయకులు గంధసిరి అంబరీష, షేక్ తాజోద్దీన్, సీపీఐఎం జిల్లా కార్యదర్శి అల్వాల వీరన్న, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో, బిజెపి వ్యవహరిస్తున్న విధానం బీసీలకు అనుకూలంగా లేదని విమర్శించారు. ఒకవైపు రాష్ట్రంలో బీసీ బందుకు మద్దతు తెలుపుతూ, మరొకవైపు రిజర్వేషన్లను పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా అడ్డుపడుతుందని బిజెపిని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ద్వంద విధానాన్ని విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42% బీసీ పార్లమెంట్లో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు రాంలాల్, కాంగ్రెస్ నాయకుడు గుండగాని వెంకన్న,గంధసిరి కృష్ణమూర్తి, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అక్కినపల్లి సాయికుమార్, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల ముఖేష్, కార్యదర్శి మామిడాల మునేష్,బీసీ నాయకులు గంధసిరి కృష్ణ,దిగజర్ల శ్రీను, రాంపెల్లి రవి,కొమ్ము నరేష్, దుస్స నర్సయ్య,రేఖ వెంకటేష్వర్లు, సిపిఐఎం నాయకుడు బాణాల రాజన్న, సయ్యద్ సర్వర్, యాకుబ్ పాషా, సాజిద్,బోడపాట్ల రాజశేఖర్,కందాల రమేష్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండీ రషీద్,బీసీ సంగం మండల నాయకులు అబ్బయ్య,గుండగాని సుందర్,నరేష్, వినయ్,సాయి, రంగనాథ్, పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధుడు మృతి..

నెల్లికుదురు, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి: మతిస్థిమితం లేని తప్పిపోయిన వృద్ధుడు మృతిచెందిన సంఘటన నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం,నైనాల గ్రామానికి చెందిన మహమ్మద్ నూర్ మహమ్మద్(80) వృద్ధుడు గత కొద్ది కాలం నుండి మతిస్థిమితం సరిగా ఉండటం లేదని, ఈ నెల 14 న తన ఇంట్లో నుండి వెళ్లి కనిపించపోయేసరికి మృతుడి మనుమడు మహమ్మద్ అప్సర్ బాషా పోలీసు లకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అట్టి వ్యక్తి నైనాల గ్రామ శివారులో ఉన్న వాళ్ల పొలాల వద్దకు వెళ్లి పొలం పక్కన ఉన్న బురదలో కాలు దిగబడగా 80 సంవత్సరాల వృద్ధుడు బయటికి రాలేని పరిస్థితులో అనే అక్కడ ఎవరు గమనించక పోయేసరికి స్పృహ తప్పి చనిపోయినట్లు,మృతుడి మనుమడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడంజ రిగిందన్నారు.



# నెల్లికుదురులో దద్దరిల్లిన వామ పక్షాల బిసి బంద్...






**కేంద్రం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టే వరకు పోరాటం ఆగదు..**

**వామ పక్ష, రాజకీయ పార్టీ నాయకుల పిలుపు..**

**నెల్లికుదురు,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** బీసీ బంద్ కు మద్దతుగా వామపక్ష రాజకీయ పార్టీల నిరసన ప్రదర్శన తో నెల్లికుదురు దద్దరిల్లింది. రాష్ట్రం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో నిర్వహించిన బీసీ బందును పురస్కరించుకుని మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. బీసీ పోరాట సంఘాల రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా నెల్లికుదురులో లో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు.వివిధ రాజకీయ పార్టీల వామపక్షల నేతలు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ హెచ్ .వెంకటేశ్వర్లు,గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,పరిపాటి వెంకట్ రెడ్డి ,యాసం రమేష్, నల్లాని నవీన్ రావ్ ఇస్సంపల్లి సైదులు, బాలాజీ నాయక్ ఆకుల జగ్గయ్య , బత్తిని అనిల్ గౌడ్, అశోద భాస్కర్ లు నిరసన కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటు ఆమోదాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంటే ఒక రాష్ట్రంలో బిజెపి పార్టీ బంద్ కు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. రాజకీయ ద్వంద వైఖరి కాకుండా చిత్త శుద్ధిని నిరూ పించు కోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వపై ఉందని వార న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి చేతులు దులుపు కోవడం కాదని రాష్ట్రంలోని అన్ని పార్టీలు కుల సంఘా లను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు అవ కాశవాద వైఖరితో ప్రజలను మోసం చేసే మరోసారి ఓట్ల ద్వారా అధికారం సంపా దించాలని చేస్తున్న కుట్రల ను అర్థం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు చట్టబద్ధత యుద్ధ ప్రాతి పదికన కల్పించకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబు గౌడ్, వరిపెల్లి ఉప్పలయ్య, కారం ప్రశాంత్ ,మాదారి ప్రశాంత్, పట్నం శెట్టి నాగరాజు, కొప్పు శ్రీను, కుమ్మరి కుంట్ల మౌనేందర్, చిర్ర వెంకన్న, తూటి వెంకటరెడ్డి,కూరపాటి వెంకటేశ్వర్లు, మంద అశోక్ వరిపెల్లి పూర్ణచందర్, వీరగాని మల్లేష్, ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమాలు ఆగవు



**✦ బిసి జేపీసీ పిలుపు మేరకు బంద్ ప్రశాంతం**

**కొత్తగూడ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:** కొత్తగూడ :- బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు ఉదయం ఉధృతం చేస్తామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బంధు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొమ్మనబోయిన వేణు యాదవ్, కుసుమ రాజన్ బాబులతో పాటుగా న్యూడెమోక్రసి పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలుపుతూ మాట్లాడారు. బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంను ఒప్పించడంలో విఫలం అయ్యిందని ఆరోపించారు. గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయించేలా ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కానీ కాలయాపన చేస్తూ బీసీ బిల్లుకు యోగ్యత లేకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ తీరును ఎండ గట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ పైన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి బిల్లు పాస్ చేయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ను రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ గుంజేడు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసం వెంకన్న మాజీ ఎక్స్ ఎంపీపీ పూల యాదగిరి మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి అజ్మీరా రజిత రమేష్ నాయక్ అజ్మీర మంగమ్మ రవి నాయక్ తో పాటు కుల సంఘాల అధ్యక్షులు యాదవ సంఘం ననబోతుల లింగన్న మున్నూరు కాపు సంఘం దానం వెంకన్న పడాల నాగేశ్వరరావు విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు రేపాక బ్రహ్మాచారి పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు మేర సంఘం అధ్యక్షులు గంగాధర బిక్షపతి జిఎంపిఎస్ కొత్తగూడ అధ్యక్షులు గజ్జిరామన్న నాలి సాంబయ్యతో గంగిరెద్దుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆవుల నేతకాని మహార్ సంగం పశువుల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ నాయకులు కాసర్ల సాంబయ్యా ఎమ్మార్పీఎస్ నాయకులు మిడతపల్లి తో పాటు ప్రజా సంఘాల నాయకులు పాటు అన్ని కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మాజీ సర్పంచులు అన్ని కులాల బీసీ నాయకులు వచ్చి బందులో పాల్గొన్నారు.




# బీసీ బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**కొత్తగూడ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ మరియు పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు బీసీల జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ లో పాల్గొన్న కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటకు ఇవాళ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి శాసనసభలో గానీ శాసనమండలిలో గాని ఏకపక్షంగా అందరిని కలుపుకొని ఎక్కడ కూడా ఎటువంటి వ్యతిరేకత లేకుండా 42% రిజర్వేషన్స్ కల్పిస్తూ విద్య ఉపాధి అవకాశలలో కూడా 42% రిజర్వేషన్ కల్పించాలని ఆమోదించి రాష్ట్రగవర్నర్కు పంపిన పక్షంలో గవర్నర్ పంపి తాత్పర్యం చేస్తున్న బిజెపి గవర్నమెంట్ కు కనువిప్పు కలిగే విధంగా ఇవ్వాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చి దానిని జయప్రదం చేయడం జరిగింది అదేవిధంగా 42% బీసీలకు ఎన్నికలలో అవకాశం కల్పిస్తూ ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన సందర్భంగా ఇవాళ హైకోర్టులో కేసు వేసి కేసు వేసినాక హైకోర్టు స్టే విధించగానే సంబరాలు జరుపుకున్న కొన్ని పార్టీలు కూడా ఇవ్వాళ వాళ్లు వీళ్లు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కూడా ప్రవర్తిస్తున్నారు.కేంద్రం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీ ల హక్కులను కాలరస్తున్నారు రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలను ఎమ్మెల్యే లను గెలిపించిన రాష్ట్ర ప్రజలను ఏ బీజేపీ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని బీసీల పక్షాన నిలబడి పోరాడేది కాంగ్రెస్ పార్టీ అని కార్యక్రమం లో ముందుగా కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు. అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.?

# రాజ్యాధికార పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల కోసం బంద్

**తొర్రూరు, అక్టోబర్ 18,ప్రజా జ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు యువ నాయకులు వరిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బీసీ బంద్ కు తొర్రూర్ పట్టణంలో అప్రతిహత మద్దతు లభించింది.ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణ టిఆర్పి యువ నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి, బంద్ లో భాగస్వామ్యం అయ్యారు.బీసీ సమాజ హక్కుల సాధనకు అంకితభావంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరిపల్లి ప్రభాకర్, దొరపల్లి రాజేష్, పేటల సురేష్, బాదం సోమేష్, నెల్లూట్ల అజయ్, కాజా సందీప్, దాసరి శేఖర్, నేమల శోభన్, నేమల బాలాజీ, చంద్రమూర్తి, గూబ మహేష్, ఉపేందర్, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.తొర్రూర్ పట్టణంలోని బీసీ ప్రజలు కూడా భారీ ఎత్తున తరలివచ్చి బంద్‌ను విజయవంతం చేశారు.



# బీసీల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మానుకోట పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న.**




**మహబూబాబాద్,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బీసీలంతా ఉద్యమాలు చేయవలసిన టైం వచ్చింది. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా బీసీల తలరాత మాత్రం మారడం లేదు బీసీలుగా మేము అడిగేది ఒకటే ఈ సమాజంలో మేమెంతో మాకు అంతే కావాలని డిమాండ్ చేస్తున్నాం 42% అసెంబ్లీ సాక్షిగా అధికారపక్షం, ప్రతిపక్షం అన్ని పక్షాలు కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించినటువంటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నటువంటి అగ్రకులాలకు సంబంధించినటువంటి వ్యక్తులు హైకోర్టులో పిటిషన్ వేస్తే వాపస్ తీసుకోమని కాంప్రమైజ్ చేయలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కాదా దీని వెనకాల ఎవరు హస్తం ఉంది. దీని వెనకాల ఎవరు కపట నాటకం ఆడుతున్నారు.దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి పార్టీ బిజెపి పార్టీ రోడ్డెక్కి మేము కూడా మద్దతిస్తున్నాం అని కపట నాటకాలు ఆడుతున్నారు. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెసు, టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం అన్ని పార్టీలు అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినటువంటి తీర్మానం పార్లమెంటుకు పంపిస్తే చట్టం చేసి బలపరచవలసిన టువంటి కేంద్ర ప్రభుత్వం కాపట నాటకాలు ఆడవద్దు. బీసీలను పరీక్షించవద్దు. ఒక బీసీ ప్రధానమంత్రి అయి ఉండి బీసీలకు సహకరించి నటువంటి విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. అని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల జీవితాలతో ఆడుకుందామని అనుకుంటే బీసీల ఓపిక నశించి తెగబడి ఎగబడితే తట్టుకోలేరు ఈ 42 శాతం కాదు రేపు జనరల్ సీట్లలో కూడా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు అందరూ ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తాం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జేఏసీలుగా ఏర్పడి రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, పట్టాభి లక్ష్మయ్య, కాముని కుమారస్వామి, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికా సదనంలో దీపావళి సంబరాలు




**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి ఎస్. షాలిని శనివారం స్థానిక బాలికల వసతి గృహాన్ని బాలసేవాసదన్, బాలుర వసతి గృహంను, చిల్డ్రన్ హోమ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తగు సూచనలు చేశారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలను గురించి వసతిగృహ సూపరింటెంట్ ధనలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం న్యామూర్తి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలికలు తాము దీపావళి పండుగ జరుపుకోవాలనుకుంటున్నామనే కోరికను న్యాయమూర్తి ఎదుట వెలిబుచ్చగా స్పందించిన న్యాయమూర్తి వెంటనే తన సిబ్బంది ద్వారా బాలుర, బాలికలకు వారివారి వసతి గృహాల్లో కాకర పువ్వత్తులు, భూ చక్రాలు, మతాబులను తెప్పించారు. అంతేకాకుండా న్యాయమూర్తి స్వయంగా బాలికలతో కలిసి వాటిని వెలిగించి వారితో సరదాగా కాసేపు గడిపారు. బాలికలకు స్వీట్లు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాకరవత్తులను, భూ చక్రాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నిరసనలు.



**బయ్యారం, అక్టోబర్ 18. ప్రజా జ్యోతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో, బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్‌కు మద్దతుగా ఇల్లందు-మహబూ బాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార, వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్, తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ, నాయిని శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, రామారావు,కురియాల చంద్రయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, నామ బాబురావు, నాయిని శ్రీనివాస్ రెడ్డి, క్రాంతి,రేపాకుల వెంకన్న, నీలారపు సంపత్, కీర్తి ఉదయ్,రామకోటి పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారుడు భూక్య సత్యనారాయణ మృతి సమాజానికి తీరని లోటు

**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ ప్రజా కళాకారుడు, ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో విస్తృతమైన కళా ప్రదర్శనలు ఇచ్చిన సాంస్కృతిక ఉద్యమకారుడు భూక్యా సత్యనారాయణ అలియాస్ సత్యన్న అలియాస్ పెద్దన్న కు నివాళులు అర్పిస్తున్న తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు న్యాయవాది జంపాల విశ్వ, విశ్వ సమాజం వ్యవస్థాపక కన్వీనర్ బాజె సైదులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు చావా రమేష్, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు సోమారపు వీరస్వామి, దుడ్డేల రామ్మూర్తి, మంగిలాల్, భూక్య సత్యన్నా కుమారుడు విక్రమ్ కూతురు విమల,ఆయన భార్య తదితరులు పాల్గొన్నారు.



# అతి తక్కువ ధరలో ప్రజలకు దీపావళి క్రాకర్స్

**ఎస్ ఆర్ ఆర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో తూకంపై దీపావళి క్రాకర్స్.**

**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కేసముద్రం రోడ్, ఈదుల పూస పల్లి వెళ్లే దారిలో ఎస్ ఆర్ ఆర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి క్రాకర్స్ సంబరాలు చేసుకోవచ్చు. పేద మధ్యతరగతి ఉన్నత వర్గాలకు సరసమైన ధరలకు అతి తక్కువ ధరలకు హోల్సేల్ ధరలకు లభించే దీపావళి కాకర్స్ ని ప్రజలు వినియోగించుకోవాలి. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో దీపావళి కాకర్స్ అంటే ఎస్ ఆర్ ఆర్ ట్రేడర్స్ మాత్రమే. దీపావళి టపాకాసులు అతి తక్కువ ధరలో లభించాలంటే ఎస్ ఆర్ ఆర్ ట్రేడర్స్ని సంప్రదించాలి. ఎస్ ఆర్ ఆర్ ట్రేడర్స్ గత నాలుగు సంవత్సరాల నుండి 365 రోజులు దీపావళి క్రాకర్స్ అందుబాటులో ఉంటాయి. కేవలం కేజీ 548 రూపాయలు మాత్రమే, ట్రేడర్స్ యజమానులు గరిపల్లి సత్య ప్రకాష్, దాచపల్లి సుధాకర్, సోమ రాంబాబు, వైష్ణవి..



# బీసీలకు నిజమైన ద్రోహి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం





- వామపక్షాల ఆధ్వర్యంలో బంధు సంపూర్ణం.
- బీసీల రిజర్వేషన్ల కోసం బీజేపీపై పోరాడుదాం
- బందు అనంతరం సభలో వామపక్ష నేతలు బి విజయ సారధి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, చిన్న చంద్రన్న, బండపల్లి వెంకటేశ్వర్లు.

**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** వామపక్షాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బందు విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 100 బైక్ లతో పట్టణ మొత్తం కలియతిరిగి షాపులు బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు బందు చేయించడం జరిగింది .ఈ సందర్భంగా మానుకోట వ్యాపారస్తులు అందరు కూడా బందుకు సంపూర్ణంగా మద్దతు తెలిపి స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన వామపక్ష పార్టీల నేతలు బి విజయసారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, చిన్న చంద్రన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, మండల వెంకన్న లు మాట్లాడుతూ బీసీలకు నిజమైన ద్రోహి బిజెపి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపినా కూడా ఇంతవరకు 42 శాతం రిజర్వేషన్లు చేయకుండా కపట ప్రేమ బిజెపి కురిపిస్తుందన్నారు. బిజెపి కోర్టులోనే బంతి పెట్టుకుని శనివారం బందులో పాల్గొని బీసీలకు ఇంకా మోసం చేస్తుంది అన్నారు. బిజెపి షెడ్యూల్ 9 లో చేర్చి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బీసీలు రోడ్లపైకి వస్తున్నా కూడా ఇంతవరకు పట్టించుకుంటలేరని ఇప్పటికైనా బిజెపి నిజస్వరూపం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో బీసీలను కలుపుకొని రాబోతున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి, సూర్జపు సోమయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, ఆకుల రాజు, చింతకుంట్ల వెంకన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, లింగ్య నాయక్, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, ఎండి ఫాతిమా, కే దాసు రమేష్, మంద శంకర్, తోట రమేష్, తండా శ్రీనాథ్, దుద్దేల రామ్మూర్తి, సామ పాపయ్య, రవిచంద్రబోస్, వంకాయలపాటి చిరంజీవి, వేణు, రాగం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాలకవర్గ పార్టీల ఊసరవెల్లి రాజకీయాలను ఎండగట్టండి




**కొత్తగూడ అక్టోబర్ 18 ప్రజాజ్యోతి :** తెలంగాణలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, అమలు చేయాలనే చిత్తశుద్ధి పాలకవర్గ పార్టీలకు లేదని, బిసిల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న ఊసరవెల్లి అవకాశవాద రాజకీయాలను బీసీ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు సంఘటితమై ఎండగట్టాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. నేడు బిసి కుల సంఘాలు ఇచ్చిన "తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్" కు మద్దతుగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ బస్టాండ్ సెంటర్లో నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మాస్ లైన్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీ,మంత్రివర్గం లో తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపిస్తే, ఆ బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని గవర్నర్ ను, కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఎందుకు అడగలేదని కొత్తపల్లి రవి ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42% బీసీలకు రిజర్వేషన్లు ఆమోదిస్తూ చేయాల్సిన చట్టబద్ధ కార్యక్రమాలని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా అడ్డుకునే కుట్రలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు బీసీ సంఘాలు ఐక్యంగా తమ వాటా కోసం ఉద్యమిస్తుంటే గత్యంతరం లేక చీమలు పెట్టిన పుట్టల్లో పాములు దూరిన చందంగా బిజెపి,బి.ఆర్.ఎస్. పార్టీలు వ్యవహరిస్తూ బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ, బీసీ బంద్ కు మద్దతు తెలిపాయని తీవ్రంగా ఆక్షేపించారు. బీసీ సమాజమంతా ఇప్పటికైనా పాలకవర్గ పార్టీల నిజస్వరూపాన్ని గ్రహించి స్థానిక సంస్థల్లో, ఎమ్మెల్యే, ఎంపీ ,ఎన్నికలలో విద్య, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ల అమలుకై పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి 42% బీసీ రిజర్వేషన్ అమలు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అఖిలపక్ష పార్టీలన్నింటిని ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న ఓట్ల రాజకీయ రంగులు వెలిసిపోతాయని హెచ్చరించారు. నేడు జరిగిన బీసీ సంఘాల బంద్ కార్యక్రమాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపితంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల కార్యకర్తలు చురుకుగా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్శం అశోక్, డివిజన్ నాయకులు మైదంపాణి, సాబిరికాని మోహన్, యాకూబ్, మల్లేష్ అభిలాష్ నాగరాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు పి. అనూష తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బయ్యారం మండల వ్యాప్తంగా నిరసనలు.

**బయ్యారం,అక్టోబర్ 18. ప్రజా జ్యోతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో,బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ,వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్‌కు మద్దతుగా ఇల్లందు-మహబూబాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార,వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్,తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ,నాయిని శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, రామారావు,కురియాల చంద్రయ్య,ఆకుల వెంకటేశ్వర్లు,నామ బాబురావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,క్రాంతి,రేపాకుల వెంకన్న,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,రామకోటి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**బయ్యారం,అక్టోబర్ 18. ప్రజా జ్యోతి:** తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ కె. ఆదినారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కజొన్న పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని,నాణ్యత ప్రమాణాలు అనుసరించి మొక్కజొన్నలను ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని తెలిపారు.అలాగే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పంట ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.అంతే కాదు రైతులు దళారుల మాయలో పడకుండా కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేగళ్ల సురేందర్,తుడుం రాజేష్,గట్ల అనుష, రేగళ్ల గణేష్,ఉప్పరపల్లి వెంకటేష్,రైతులు సత్యం,వెంకన్న,అజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు పై కపట నాటకం ఆడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం







**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం పట్టణ కేంద్రంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్‌లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. శనివారం రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బీసీ బిడ్డలు 60% పైబడి ఉండి కూడా గత కొన్ని దశాబ్దాలుగా సామాజికంగా రాజకీయంగా,ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న బీసీ వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు..పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు మనకు శాశ్వత%శీ% కాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42% రిజర్వేషన్ న్యాయపరమైన, రాజ్యాంగ%శీ% లో పొందుపరిచబడిన విషయమని అన్నారు..ం10% ఈ డబ్ల్యూ సి కోటా రిజర్వేషన్ తోనే 50% రిజర్వేషన్ ఎత్తివేత క్రాస్ అయ్యిందని,ఆ రోజుతోనే 110% రిజర్వేషన్ లో మన భారత రాజ్యాంగ వ్యవస్థ,మనము ఉన్నామని ఇది కోర్టు లు గుర్తించాలని అన్నారు.. 78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60% పైబడి ఉన్న బీసీ బిడ్డలు ఇంకా అరువులు జాసిబిఆర్ అడుక్కునే పరిస్థితి రావడం డియర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగానికి కూడా మచ్చ అని అన్నారు.రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జీఎంపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మా, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సీఐటీయూ నాయకులు జి నరేష్, మరియు వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..

# కొమరం భీమ్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమి పూజ.



**బయ్యారంఅక్టోబర్ 18. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఆదివాసీ పోరాట హక్కుల సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసి ఆరాధ్యుడైన కొమరం భీమ్ విగ్రహాలను స్థాపించేందుకు మిరియాల పెంట, కంబాలపల్లి గ్రామాలలో శనివారం తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల శివకుమార్ అధ్యక్షతన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం మట్టితవ్వి పూలు,పసుపు,కుంకుమ జల్లి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు,చట్టాలపై చైతన్యవంతం చేయటానికి గ్రామాల్లో ఆదివాసి ప్రజలందరూ కూడా పార్టీల కతీతంగా ఆదివాసి మహిళలు, విద్యార్థులు,యువకులు,ప్రజలందరూ కూడా ఐక్యంగా నిలబడి కంబాలపల్లి మిర్యాల పెంట గ్రామాల్లో కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయుటకు అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,మండల నాయకులు అలెం కృష్ణ,మూల మధుకర్ రెడ్డి,చీమల గోపాల్,బొల్లి మన్సూర్,వాసవి నాగేశ్వరరావు,అల్లూరి నరేష్,గుంట కాంతారావు తదితరులు పాల్గొన్నారు.







# కేసముద్రం సర్కిల్ పోలీస్ స్టేషన్, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.**

**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శనివారం కేసముద్రం సర్కిల్, కేసముద్రం పోలీస్ స్టేషన్, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు, ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు.విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భనలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు,కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

